
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

సోమవారం 6 మే 2024 | పేజీలు 8

# క్యాడర్ లేక... బీబీ పాటిల్ ఢీలా..!



- జహీరాబాద్‌లో బీజేపీ ఒక్క ఎమ్మెల్యేతో ఎదురీత
- పదేళ్లు ప్రజలకు దూరం
- పాటిల్ అభివృద్ధి చేయలేదన్న ఆరోపణలు
- హిందుత్వంపై ఓట్లు దండుకునేందుకు ప్రయత్నాలు
- ఒకే వర్గానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు ఆరోపణలు

అందోల్ మేజర్ న్యూస్ : జహీరాబాద్ లోకసభ నియోజకవర్గ పరిధిలో బీజేపీ పార్టీకి పెద్దగా క్యాడర్ లేకపోవడంతో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ బీబీ పాటిల్ ఎదురీదుతున్నాడు. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందిన బీబీ పాటిల్ నియోజకవర్గం పరిధిలో చెప్పుకోదగ్గ పనులను ఒక్కటి కూడా చేపట్టకపోవడాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. నియోజవకర్గానికి చుట్టపు చూపుగా వచ్చే బీబీ పాటిల్‌ను స్థానికంగా 'బిజినెస్ పాటిల్' పిలుసుకుంటున్నారు. గత పదేళ్లలో అప్పటి మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌లు ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు తప్ప ఎంపీ నిధుల నుండి చేపట్టిన అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసిన సందర్బాలే లేవని చెప్పవచ్చు. నియోజకవర్గం పరిధిలో అందోలు, జహీరాబాద్, నారాయణఖేడ్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో కేవలం కామారెడ్డిలో మాత్రమే బీజేపీ ఎమ్మెల్యే గెలుపొందారు. మిగతా నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రేస్, రెండు నియోజకపర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. కేవల శ్రీరాముడి పేరుతో ఓట్లు దండుకోవాలన్న అలోచనతో ఉంది. ఆర్ఎస్ఎస్,భజరంగ్‌దళ్‌కు చెందిన కార్యకర్తలు ఆయన విజయం కోసం పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో లక్షకుపైగా ఉన్న మైనార్టీలు మాత్రం ఈ సారి ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. ఎంపీగా ప్రతి సంవత్సరం కెటాయించిన నిధులను పదేళ్లపాటు వినియోగించకుండా నిధులు ల్యాప్స్ చేసిన ఘనత బీబీ పాటిల్‌దేనని స్థానిక నాయకులు అంటున్నారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఎంపీ బీబీ పాటిల్ పదేళ్లు బీఆర్ఎస్ పార్టీలో ఎంపీగా ఉండి నియోజకవర్గంలో పెద్దగా అభివద్ధి చేయలేదన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి ఇబ్బందులను, వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దేశంలో బీజేపీ ట్రెండ్ నడుస్తుండడాన్ని పసిగట్టి పార్టీలో చేరాడు. 2019లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి కేవలం 1.50 లక్షల ఓట్లు మాత్రమే పోలయ్యాయి. బీబీ తన సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు అ పార్టీకి చెందిన నాయకులే ఆరోపించడం విశేషం. ఇటీవల నరేంద్రమోదీ బహిరంగ సభకు ప్రజలను తరలించిన కార్యకర్తలకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇవ్వకపోవడంతో స్వంత డబ్బులు పెట్టుకున్నామని గ్రామాల్లోని బీజేపీ శ్రేణులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

## బీఆర్ఎస్‌కు ఆదరణ తగ్గినట్లేనా?

జహీరాబాద్ లోకసభకు 2014,2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బీబీ పాటిల్ ఎంపీగా గెలుపొందిన విషయం తెలిసిందే. బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ప్రక్క నియోజకవర్గానికి చెందిన గాలి అనీల్‌కుమార్‌కు లోకసభ అభ్యర్థిగా ఖరారు చేశారు. అందోలు నియోజకవర్గంలో మాత్రం అందోలు, జోగిపేట, రాయికోడ్, అల్లాదుర్గం, వట్‌పల్లి, టేక్మాల్ మండలాల్లో బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రేస్ పార్టీలో చేరారు. జోగిపేటలోని 14 మంది కౌన్సిలర్లలో ఒక్క కౌన్సిలర్ కూడా పార్టీలో లేకపోవడం శోచనీయం.

# ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా చేపట్టాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. ;. ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బివిఆర్ఐటి నర్సాపూర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు.నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పరిశీలన పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఆదివారం నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఓటు వేయడానికి వచ్చే ప్రతి పౌరునికి అధికారులు సహాయసహకారాలు అందించాలన్నారు. కలెక్టర్ వెంట , ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





# కల్ల బొల్లి మాటలు చెప్పి...

అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దెనెక్కింది

-సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



వివరాలు 8లో

# నీలం మదుకు మద్దతుగా ఇంటిట ప్రచారం

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నర్సాపూర్ తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ఆదివారం నాడు మండల పరిధిలోని దేవులపల్లి గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ హయంలో అన్ని వర్గాలకు మోసం చేయడం జరిగిందని





నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు 10 సంవత్సరాల కాలంలో గ్రామాల్లో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు నీలం మధు బీసీ బిడ్డ మంచి మనసున్న వ్యక్తి అని ఆయనకు మంచి సేవా గణం కలిగిన వ్యక్తి అని కావున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు సూచించారు అనంతరం పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాగరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు, నాయకులు నరసింహారెడ్డి, సున్నం సతీష్ ,శివాంజనేయులు ,సత్యం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ,రాములు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటిట ప్రచారం

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, మెదక్ బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఆదివారం నాడు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామగౌడ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పార్టీ గ్రామ అధ్యక్షులు,కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎంపీ అభ్యర్థి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు అర్థమయ్యేటట్టు వివరిస్తూ నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు ఇప్పటికైనా ప్రజలు గమనించి అభివృద్ధిపరిచే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు నాయకులు దుర్గారెడ్డి, కిషోర్ గౌడ్, ఫైజోద్దీన్ ప్రతాప్ గౌడ్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



# బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం

కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, బిజెపి పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా బిజెపి పార్టీ శ్రేణులు ఆదివారం నాడు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆయన గెలుపు కోసం ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ వారు ఓటర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని నేడు మళ్లీ మోడీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు గత పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# కౌన్సిలర్ గోపాలమ్మ ఆద్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీలో కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య ఆద్వర్యంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని హస్తం గుర్తు కు ఓటు వేసి నీలం మధు ముదిరాజ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# బీరప్ప బస్తి'లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం ఉదృతంగా కొనసాగుతోంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 11'వ వార్డు బీరప్ప బస్తి'లో బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి శనివారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శారదా, కౌన్సిలర్లతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎం.పీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి కి మద్దతుగా కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సకలజనుల సంక్షేమం బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, టౌన్ అధ్యక్షులు వి. హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీకాంత్ యాదవ్, బి సంధ్య జైపాల్ రెడ్డి, సతీష్, ప్రభు,స్థానిక మాజీ వార్డ్ మెంబర్ శారద, నాయకులు, శ్రీనివస్ రాజు,శబాజ్, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా వి.వి.ఆర్ ఫౌండేషన్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మబస్తిలో నివసించే వృద్ధురాలు లక్ష్మి (85) వయోభారంతో ఆదివారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పేద కుటుంబానికి అండగా నిలుస్తూ వి.వి.ఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థికంగా అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకులు ఇమ్రాన్ , నవీన్ రెడ్డి , జోగారం , ప్రసాద్ , గాంధీ , శ్రీను , కాలనీవాసులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిన్నారం మండలం ఉట్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



జిన్నారం మేజర్ న్యూస్:ఉట్ల,దాదిగూడెం గ్రామాలలో బి ఆర్ స్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి కి మద్దతుగా ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించిన జిల్లా పరిషత్ వైస్ చేర్మెన్ ప్రభాకర్ , రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అడిగే హక్కు బి ఆర్ స్ పార్టీ కె ఉన్నదాని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో ప్రజలను మోసం చేసింది అని తప్పకుండా ప్రజలు అందరూ బి ఆర్ స్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

